# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 87 | పేజీలు: 4 | వెల: రూ.4/- | మంగళవారం 25 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## వేధింపుల భర్తను కడతేర్చిన భార్యలు

### పెట్రోల్ పోసి నిప్పంటించిన ఇద్దరు పెళ్లాలు

**నిజామాబాద్, నవంబర్ 24 (నమస్తే ఉదయం)** మద్యం సేవించి తరచూ వేధిస్తున్న భర్తను ఇద్దరు భార్యలు కలసి మట్టుబెట్టారు. దారుణంగా హత్య చేశారు. ఆయన ఇద్దరు భార్యలు పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ మండలం దేవక్కపేటలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దేవక్కపేటకు చెందిన మలవత్ మోహన్ (42)కు ఇద్దరు భార్యలు కవిత, సంగీత ఉన్నారు. మోహన్ తరచూ మద్యం తాగుతూ.. భార్యలతో గొడవ పడుతుండేవాడు. ఆదివారం రాత్రి వారిద్దర్నీ గదిలో బంధించాడు. దీంతో విసిగిపోయిన భార్యలిద్దరూ అతడిని వదిలించుకోవాలనుకున్నారు. పథకం ప్రకారం.. సోమవారం ఉదయం పెట్రోల్ కొనుగోలు చేసి తీసుకొచ్చారు. ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న మోహన్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించారు.

## చదువుతోనే
# ఉజ్వల భవిష్యత్



### అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి
### కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
### తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
### అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
### గతంలో ఎవరు సిఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
### అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు శ్రీకారం
### సొంత నియోజకవర్గం పర్యటనలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే ఉదయం)**

మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభ మవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థీ ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం

..మిగతా 2లో



## కోకాపేటలో ఎకరం ధర రికార్డు స్థాయిలో
# రూ.137.25 కోట్లు

**గండిపేట, నవంబర్ 24 (నమస్తే ఉదయం)**

కోకాపేటలో భూమి రికార్డు ధర పలికింది.కోకాపేటలోని నియోపొలిస్ ప్రాంతంలోని సర్వేనంబర్ 17,18లోని భూములను తెలంగాణ ప్రభుత్వం సోమవారం వేలం వేసింది.సర్వే నంబర్ 17లోని ఎకరం భూమి ధర రికార్డు స్థాయిలో రూ. 137.25 కోట్లు పలికింది.నియోపొలిస్ లో మొత్తం 41ఎకరాల విస్తీర్ణంలోని ఆరు ప్లాట్లను హెచ్ఎండీఏ వేలం వేసిన సంగతి తెలిసిందే.కోకాపేట్ ప్లాట్లకు ఎకరానికి 99 కోట్లఆఫ్ సెట్ ధరతో ఇవాళ ఈ రెండు ప్లాట్లను విక్రయించింది.సర్వేనంబర్ 17లో 4.59 ఎకరాలు,18లో 5.31ఎకారాలు ఉంది.మొత్తం 9.9 ఎకరాలకు గానూ 1,355.33 కోట్ల ధర పలికింది. ఇక డిసెంబర్ 3వ తేదీన ప్లాట్ నంబర్24,28లోని మిగతా ప్లాట్లకు వేలం జరగనున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు పేర్కొన్నారు.గోల్డెన్ మైన్ లోని సైట్-2లో 1.98 ఎకరాలు,మూసాపేటోలోని 11.48ఎకరాలు, 3.18ఎకరాల్లోని రెండు సైట్లను వేలం వేయనుంది. గోల్డెన్ మైన్ కు రూ.70 కోట్లు,మూసాపేట్ సైట్ ను 75 కోట్ల చొప్పున హెచ్ఎండీఏ ఆఫ్ సెట్ ధరను ఇప్పటికే ప్రకటించింది.ఇటీవల రాయదుర్గంలో 7.67 ఎకరాలకు తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాల సంస్థ(టిజిఐఐసి)నిర్వహించిన వేలంలో రూ.1,357 కోట్లకు ఓ సంస్థ దక్కించుకుంది.రాయదుర్గంలో కనీస ఎకరం ధర రూ.101 కోట్లు నిర్ణయించగా,వేలంలో రూ.1.77 కోట్లు పలికింది.

## బాలీవుడ్ నటుడు
# ధర్మేంద్ర కన్నుమూత

**హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే ఉదయం)**

బాలీవుడ్ ప్రముఖ నటుడు ధర్మేంద్ర (89) కన్నుమూశారు. కొంతకాలం గా తీవ్ర అనారోగ్యంతో బాధపడు తున్న ఆయన నేడు తుదిశ్వాస విడిచారు. ఇటీవల ఆయన ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చికిత్స కూడా తీసుకున్నారు. డిశ్చార్జ్ అయ్యాక ఇంట్లో వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. 300కు పైగా చిత్రాల్లో నటించిన ఆయన యాక్షన్ కింగ్‌గా..

..మిగతా 2లో



# త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

### రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్.. కొడంగల్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి

**కొడంగల్, నవంబర్ 24 (నమస్తే ఉదయం)** రాష్ట్రంలో త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఈ ఎన్నికల్లో ఎన్నుకోవద్దని సూచించారు. అభివృద్ధి చేసే వారికే అండగా నిలవండి అని కోరారు.సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని మహిళలు ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల కోసం రాజకీయాలను పక్కనబెట్టాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అంతా ఒక్కటే అని సంకేతమివ్వాలని సూచించారు. కొడంగల్‌లో పర్యటన సందర్భంగా అక్షయ పాత్ర కిచెన్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే రూ.103కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో పల్లె వెలుగు బస్సును ప్రారంభించారు.



## రాహుల్ బిసి వ్యతిరేకతను
# ఢిల్లీలోనే ఎండగడతాం



### బిసి రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం
### కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తాం
### 42శాతం ఇవ్వకుండా దేశమంతా రాహుల్ ప్రయారం
### వచ్చే పార్లమెంటులో దీనిపై రాహుల్ చర్చించాలి
### బిఆర్ఎస్ నేతల సమావేశంలో కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే ఉదయం)**

బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహంపై ఆ పార్టీ తీరును ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో

..మిగతా 2లో



## తమిళనాడులో
# ఘోర ప్రమాదం

### రెండు ప్రైవేట్ బస్సులు ఢీకొని
### ఆరుగురు దుర్మరణం

**చెన్నై, నవంబర్ 24 (నమస్తే ఉదయం)**

తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. తెనకాశీ-మదురై రోడ్డులో ఎదురెదురుగా వస్తున్న రెండు ప్రైవేటు బస్సులు ఒకదాన్నొకటి ఢీకొన్న ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో 28 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. మదురై నుంచి సెన్‌కొట్టాయ్ వెళ్తున్న ఓ ప్రైవేటు బస్సు.. తెన్‌కాశీ నుంచి వస్తోన్న మరో బస్సును బలంగా ఢీకొట్టింది. ప్రమాదం దాటికి రెండు బస్సులు తీవ్రంగా ధ్వంసమ య్యాయి. ఈ సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే అక్కడికి

..మిగతా 2లో

# పుచ్చ లేచిపోద్ది

### మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి కవిత స్ట్రాంగ్ వార్నింగ్
### నిరంజన్ రెడ్డికి మూడు ఫామ్‌హౌస్‌లు ఉన్నాయని కవిత ఆరోపణ
### ఆయన అవినీతి కేసీఆర్‌కు తెలియదా అని సూటి ప్రశ్న
### హరీశ్ వల్లే నిరంజన్‌పై కాంగ్రెస్ చర్యలు తీసుకోవట్లేదన్న కవిత

**హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే ఉదయం)**

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షు రాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తనను ఉద్దేశించి "పుచ్చువంకాయ, సచ్చు వంకాయ" అంటూ అవమా నకరంగా మాట్లాడుతున్నారని, మరోసారి ఇలా పిచ్చిగా మాట్లా డితే "పుచ్చ లేచిపోతుంది" అని ఘాటుగా హెచ్చరించారు. తండ్రి వయసు వారన్న గౌరవంతో ఇన్నాళ్లూ మౌనంగా ఉన్నానని, ఇకపై సహించేది లేదని స్పష్టం చేశారు.

'జాగృతి జనం బాట' కార్యక్రమంలో భాగంగా వనపర్తిలో మీడియాతో మాట్లాడిన కవిత, నిరంజన్ రెడ్డిపై సంచలన అవినీతి ఆరోపణలు చేశారు. ఒక్కసారి మంత్రి అయిన నిరంజన్ రెడ్డి

..మిగతా 2లో



# చదువుతోనే ఉజ్వల భవిష్యత్

మొదటి పేజీ తరువాయి...



నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామ న్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం.త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రామలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఆ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇప్పటికే నిర్మించిన అదనపు తరగతి గదులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రంథాలయ భవనాల ప్రారంభోత్సవం కూడా ఈ సందర్భంగా జరిగింది, వీటి కోసం రూ.2.95 కోట్లు వెచ్చించారు. కొడంగల్ పట్టణ అభివృద్ధి దిశగా అత్యంత కీలకంగా పరిగణిస్తున్న రోడ్డు విస్తరణ పనులకు ఒక్కటే రూ.60 కోట్లు కేటాయించగా, కొత్త గెస్ట్ హౌస్ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేశారు. కోస్గి వ్యవసాయ మార్కెట్‌లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.4.50 కోట్లు మంజూరు చేయడం రైతులకు ఉపయోగకరంగా ఉండనుంది. ఈ మొత్తం ప్రాజెక్టులు కొడంగల్ నియోజకవర్గపు సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చడంలో పెద్ద అడుగుగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

## పుచ్చ లేచిపోద్ది

మొదటి పేజీ తరువాయి...

మూడు ఫామ్‌హౌస్‌లు ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. అందులో అసైన్డ్ భూములు కూడా ఉన్నాయని ఆరోపించారు. కృష్ణా నది కాలువ సైతం ఆయన ఫామ్‌హౌస్ నుంచే వెళ్లేలా మళ్లించుకున్నారని స్థానికులు చెబుతున్నారని అన్నారు.ఈ అవినీతి వ్యవహారాలు కేసీఆర్‌కు తెలియవా? లేక హరీశ్ రావు అడ్డుపడి కేసీఆర్ దృష్టికి వెళ్లకుండా కాపాడారా? అని కవిత నిలదీశారు. నిరంజన్ రెడ్డి అవినీతిపై ఇక్కడి చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారని, మీడియా ముఖంగా ఈ విషయాన్ని కేసీఆర్ దృష్టికి తీసుకెళుతున్నానని తెలిపారు.అదే సమయంలో, నిరంజన్ రెడ్డి అవినీతిపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కవిత ప్రశ్నించారు. హరీశ్ రావుకు సన్నిహితుడు కావడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను కాపాడుతోందని తాను బలంగా నమ్ముతున్నానని చెప్పారు. బీఆర్ఎస్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసిన కవిత, ఆ పార్టీలో ఉద్యమకారులు ఉండలేక సతమతమవుతున్నారని వ్యాఖ్యానించారు.

## బాలీవుడ్ నటుడు ధర్మేంద్ర కన్నుమూత

మొదటి పేజీ తరువాయి...

బాలీవుడ్ హీ-మ్యాన్‌గా గుర్తింపు పొందారు. భారతీయ చిత్ర పరిశ్రమలో అత్యంత విజయవంతమైన నటులలో ధర్మేంద్ర ఒకరు. ఆరు దశాబ్దాలకు పైగా కెరీర్‌లో అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలు వచ్చాయి. ధర్మేంద్రకు ఇద్దరు భార్యలు కాగా, ఒకరు ప్రకాశ్ కౌర్, మరొకరు హేమమాలిని. ఆయనకు ఆరుగురు పిల్లలు ఉన్నారు. ఆయన సూపర్ హిట్ చిత్రాల్లో షోలే, ధరమ్ వీర్, సీతా ఔర్ గీతా, చుప్కే చుప్కే, గజబ్, దో దిశాయే, ఆంఖే, షికార్, ఆయా సావన్ ఝూమ్ కే, జీవన్ మృత్యు, మేరా గావ్ మేరా దేశ్, యాదోం కీ బారాత్ సహా మరెన్నో ఉన్నాయి. 1935 డిసెంబర్ 5వ తేదీన జన్మించిన ధర్మేంద్ర అసలు పేరు ధరమ్ సింగ్ డియోల్. సన్నీ డియోల్, బాబీ డియోల్, ఇషా డియోల్ ఆయన సంతానమే.1960లో 'దిల్ బీ తేరా హమ్ బీ తేరా'తో ధర్మేంద్ర నటుడిగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టారు. ఆయన చివరి చిత్రం 'ఇక్కీస్' త్వరలో విడుదల కానుంది. చిత్ర పరిశ్రమకు ఆయన చేసిన సేవలకు గాను కేంద్ర ప్రభుత్వం 2012లో పద్మభూషణ్‌తో సత్కరించింది. ధర్మేంద్ర రాజకీయాల్లోనూ రాణించారు. 2004లో బికనీర్ నుంచి బీజేపీ ఎంపీగా గెలుపొందారు.



## అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు

### మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి.

గద్వాల జిల్లా ప్రతినిధి (ధరూర్), నవంబర్ 24(నమస్తే ఉదయం) అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని మాజీ ధరూర్ మండల్ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారంధరూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు గ్రామంలో ఇందిరా మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధరూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి హాజరై ఇందిరమ్మ చీరలకు మహిళా సంఘ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నదని మహిళల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రతి ఒక్క మహిళ మహిళా సంఘాల్లో చేరాలని మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ఎన్నో రకాల నిధులను విడుదల చేస్తుందని ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో డైలాగ్ నవీన్ కుమార్, వెంకటేష్, మహిళా సంఘ అధ్యక్షురాలు సంతోషమ్మ మహిళా సంఘాల లీడర్లు యువ నాయకులు పురుషోత్తం రెడ్డి, మాజీ సర్పంచ్ అంపన్న ,తిమ్మప్ప లక్ష్మన్న రంగన్న నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

**న్యూఢిల్లీ, నవంబర్ 24 (నమస్తే ఉదయం)**

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం. జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి.ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.



వట్టేపల్లి రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి లు

## వట్టేపల్లి రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

బుద్వేల్, నవంబరు 24 (నమస్తే ఉదయం) : మైలార్ దేవ్ పల్లి వట్టేపల్లి రైల్వే ట్రాక్ వద్ద చేపట్టిన ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను... వేగవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాసరెడ్డి. రాజేంద్ర నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి, స్థానిక అధికారులతో కలిసి వట్టేపల్లి ఓవర్ బ్రిడ్జి వద్ద నిర్మాణ పనులను పరిశీలించారు. పాతబస్తీకి ప్రధానంగా ఉన్న మైలర్ దేవ్ పల్లి రోడ్డును మూసివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారన్నారు. మైలార్ దేవ్ పల్లి వద్ద రోడ్డు మూసివేయడంతో బహదూర్ పూర, శాస్త్రి పురం, వల్లే పల్లి, ఓవైసీ హిల్స్, ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు అరాంఘర్ నుండి రావడం వలన అరాం ఘర్ చౌరస్తా వద్ద తీవ్రమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతున్నదన్నారు. ఈ విషయము ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లడంతో జనవరిలోగా వట్టేపల్లి రైల్వే బ్రిడ్జి ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిపారని ఆయన తెలిపారు.

### రాహుల్ బిసి వ్యతిరేకతను

## ఢిల్లీలోనే ఎండగడతాం

మొదటి పేజీ తరువాయి...



బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపై, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టవచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. బీజేపీ పదేపదే బీసీల మాట చెబుతుంది కానీ వారికి రిజర్వేషన్ల నుంచి మొదలుకొని నిధుల అమలు దాకా, ఓబీసీ సంక్షేమ శాఖ వరకు అన్ని అంశాల్లో ద్రోహం చేస్తున్నదని, బీజేపీ చేస్తున్న మోసాన్ని సైతం ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు బీసీలకు బ్జడెట్‌లో సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బ్జడెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని గ్రామ స్థాయి వరకు వివిధ రూపాల్లో తీసుకువెళ్లాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పైన కేటీఆర్ పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ వర్గాలకు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని ఏ ఇతర ప్రభుత్వ చరిత్రలో ఎప్పుడూ చేసిన దాఖలాలు లేవని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముఖ్యంగా కుల వృత్తులకు సహకారం అందించడం నుంచి మొదలుకొని విద్యారంగంలో ఏర్పాటుచేసిన విద్యా సంస్థల వరకు బీసీ వర్గాలకు కేసీఆర్ చేసిన మేలును తెలంగాణలోని బీసీలు గుర్తుంచుకున్నారని, వారంతా కేసీఆర్ వెంటే ఉన్నారని తెలిపారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్.. కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ల పేరుతో చేస్తున్న మోసంపై ఒక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న మోసాన్ని పార్టీ నేతలంతా ప్రజల్లోకి తీసుకువెళ్తారని తెలియజేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను త్వరలోనే పార్టీకి అందజేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, జోగు రామన్న, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి...

చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అతివేగం,నిర్లక్ష్యపు డ్రైవింగే ప్రమాదానికి కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికం గా నిర్ధరించారు. క్షతగాత్రులను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నామని, సీసీటీవీ ఫుటేజ్‌లను సేకరిస్తున్నామని తెలిపారు. ప్రమాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.




టి వీరేందర్ గౌడ్ ను సన్మానిస్తున్న పాండు యాదవ్

## వందేమాతరగీతం మన స్వాతంత్ర్య పోరాటానికి శక్తిగా నిలిచింది..

### ఈ గీతాన్ని ప్రేరణగా తీసుకొని వికసిత్ భారత్ లక్ష్యంగా నేటి యువతరం ముందుకు నడవాలి : టి వీరేందర్ గౌడ్

బుద్వేల్, నవంబరు 24 (నమస్తే ఉదయం): వందేమాతర గీతం ఆలపించి 150 సంవత్సరం లోకి అడుగుపెట్టిన సందర్భంగా మైలర్ దేవ్ పల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పాండు యాదవ్ ఆధ్వర్యంలో మైలార్ దేవుపల్లి ప్రాథమిక పాఠశాల లో వందే మాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ టి.వీరేందర్ గౌడ్ , రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ముందుగా అందరికీ వందే భారత్ గీతం వెలువడి 150 సంవత్సరం లోకి అడుగుపెట్టిన సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి వీరేందర్ గౌడ్, మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ యొక్క వందే మాతర గీతం 150 సంవత్సరాల వేడుకలను నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు నిర్వహించుకోవాలన్నారు. వందే మాతర గీతాలాపన స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక పెద్ద ముందుకు గా ఉన్న విషయం మనం అందరం గుర్తుపెట్టుకోవాలన్నారు. వందే మాతర గీతాలాపన మనమందరం స్పూర్తి గా తీసుకొని వికసిత్ భారత్ లక్ష్యంగా దేశ ప్రధానానరేంద్ర మోదీ కి నేతృత్వం లో మనం ముందుకు సాగాలన్నారు వందే మాతర గీతం మన స్వాతంత్ర్య పోరాటానికి శక్తిగా నిలిచింది అన్నారు. అదే విధంగా ఈ గీతాన్ని ప్రేరణగా తీసుకొని వికసిత్ భారత్ లక్ష్యంగా నేటి యువతరం ముందుకు నడవాలి అని ప్రతి ఒక్కరికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, బుచ్చి రెడ్డి, సంతు గౌడ్, నవారు మురళీధర్ రెడ్డి, బబ్లూ, మధుసూదన్ రెడ్డి, మజార్ సీ హెచ్. ప్రభుదాస్, రామ రావు, ఆదిముల శేఖర్, స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ రెడ్డి, కృపాకర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోంది


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్


మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

కొత్తకోట, నవంబర్ 24 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలు చేస్తుందని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు.సోమవారం కొత్త కోట మండలం పాలెం గ్రామ పంచాయతీ రైతు వేదికలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి - ఇందిరా మహిళా శక్తి ఉచిత చీరల పంపిణీ కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంచుతుంటే తన స్వంత ఇంటి ఆడపడుచులకు కుంకుమ సారే పంచుతున్న ఆనందం కలుగుతుందని అన్నారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన మహిళలందరికీ చీరలు ఇవ్వడం జరుగుతుందని, కొత్తకోట మండలములో 751 సంఘాలు ఉన్నాయని , వాటిలో 8500 మంది మహిళలు సభ్యులుగా ఉంటే మరో 8500 మంది సంఘం బయట ఉన్నారన్నారు. సంఘము బయట ఉన్న ప్రతి ఒక్క మహిళను సంఘములో చేర్పించి ప్రభుత్వం ఇస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల ఫలాలు అందుకునే విధంగా బాధ్యతలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులను సూచించారు. గత పది సంవత్సరాల్లో మహిళా సంఘాల్ని నిర్వీర్యం చేశారని మళ్లీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రమాదవశాత్తు మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే వారు తీసుకున్న రుణాన్ని తిరిగి వసూలు చేసే వారిని, కానీ ప్రజా ప్రభుత్వంలో మహిళ ప్రమాద వశాత్తూ చనిపోతే తీసుకున్న రుణము మాఫీ చేయడంతో పాటుగా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పావలా వడ్డీ రుణాలు ఇవ్వడం జరుగుతుందని, మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి పెట్రోల్ పంపులు, సోలార్ యూనిట్లకు యజమానులను చేసే కార్యక్రమం చేపట్టాము. వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులకు యజమానులు, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఉత్పత్తి చేసే వస్తువులను హైదరాబాద్ లోని శిల్పారామంలో మంచి రేటుకి అమ్ముకునే విధంగా 150 స్టాళ్లను ఏర్పాటు చేయడం జరిగిందని అవి మహిళలకు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మహిళా సమాఖ్య చైర్మన్ చెన్నమ్మ, యామిని, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ, ఎపియం లు, వి.ఓ లు, మహిళా సంఘాల సభ్యులు, మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.


సియం.ఆర్.యఫ్ చెక్కులను అందజేస్తున్న యం ఎల్ ఎ. డా రాజేష్ రెడ్డి

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల వైద్యానికి వరం

### ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, నవంబర్ 24(నమస్తే ఉదయం) ముఖ్యమంత్రి సహాయనిది పేదల వైద్యానికి వరం లాంటిదని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డా రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారంనాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ పట్టణం, నాగర్ కర్నూల్ మండలం, బిజినపల్లి , తిమ్మాజిపేట మండలాలకు చెందిన కుటుంబాలకు సి.యం.ఆర్.యఫ్ చెక్కులను ఎమ్మెల్యే డా కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేరాజేష్ రెడ్డి మాట్లాడుతూ.ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు..ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు..ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు , మండల్ ప్రెసిడెంట్ కోటయ్య ,మాజీ కౌన్సిలర్స్,మాజీ వైస్ ఎంపీపీ ,స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు..



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

బిజినేపల్లి, నవంబర్ 24 (నమస్తే ఉదయం) బిజినేపల్లి మండల కేంద్రానికి చెందిన గుడిసె నాగయ్య అనే వ్యక్తి అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని జర్నలిస్టు కరిగళ్ళ లలిత సుదర్శన్. సోమవారం పరామర్శించి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట బీసం గోపాల్, కృష్ణయ్య, పరుశరాములు, రాములు, బాలస్వామి, శ్రీనివాసులు,తదితరులు ఉన్నారు.

## నేడు ఎంపీ డీకే అరుణ కొత్తకోటకు రాక



కొత్తకోట, నవంబర్ 24 (నమస్తే ఉదయం )కొత్తకోట పట్టణంలో ఏక్తా యాత్ర కార్యక్రమం పురస్కరించుకొని ఈ యాత్రలో పాల్గొనడానికి ముఖ్య అతిథిగా డి.కె. అరుణ మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు మంగళవారం పట్టణానికి వస్తున్నారని మహబూబ్నగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొమ్ము భరత్ భూషణ్ తెలిపారు.150 వ సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కొమ్ము భరత్ భూషణ్ కోరారు.

## పాలకుర్తి తహసీల్దార్‌గా సూత్రం సరస్వతి



జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 24 (నమస్తే ఉదయం) : జిల్లా లోని పాలకుర్తి మండల తహసీల్దార్ గా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న సూత్రం సరస్వతిని మండల తహసీల్దార్ గా నియమిస్తూ జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాలకుర్తి తహసీల్దార్ గా విధులు నిర్వహించిన చేసిన శ్రీధర్ జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సూపరిండెంట్ గా బదిలీ అయ్యారు.


నూతన డీసీసీ అధ్యక్షురాలిని కలిసిన అభిగౌడ్

## పార్టీని జిల్లాలో మరింత పటిష్టం చేసేందుకు తమ పూర్తి సహకారం ఉంటుంది

### తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) మెంబర్ చిలువేరు అభి గౌడ్

### నూతనంగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా నియమితులైన లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ కి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపిన అభి గౌడ్

జనగామ జిల్లా ప్రతినిధి, నవంబర్ 24(నమస్తే ఉదయం) జిల్లా కాంగ్రెస్ పగ్గాలు చేపట్టిన లకావత్ ధన్వంతి లక్ష్మీనారాయణ కి ఈ సందర్భంగా అభి గౌడ్ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపి పార్టీని జిల్లాలో మరింత పటిష్టం చేసేందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ (ఆర్టిఏ) మెంబర్ చిలువేరు అభి గౌడ్ భరోసా ఇచ్చారు. లకావత్ ధన్వంతి నియామకంతో జనగామ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు కొత్త ఉత్సాహం, కొత్త దిశ లభిస్తుందని పార్టీ వర్గాలు అభిప్రాయం.పార్టీ పటిష్ఠమైన నాయకత్వానికి ఆమె అనుభవం, నిబద్ధత కాంగ్రెస్ శ్రేణులకు మరింత బలాన్ని చేకూరుస్తాయని ఈ సందర్భంగా చిలువేరు అభి గౌడ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా, మహిళా నాయకురాలుగా ఆమె పదవి చేపట్టడం జిల్లాలోని మహిళా కార్యకర్తలలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని, ప్రజలతో పనిచేయడంలో ఆమెకున్న అనుభవం, ఆమె భర్త డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ అండదండలు ఆమె విజయానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కలయిక కేవలం వ్యక్తిగత అభినందన మాత్రమే కాకుండా, జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భవిష్యత్తులో రెండు ముఖ్య విభాగాల మధ్య సానుకూల సహకారాన్ని సూచిస్తుందని పలువురు విశ్లేషిస్తున్నారు. నూతన అధ్యక్షురాలిగా ధన్వంతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి కొత్త శక్తిని, మార్గదర్శకత్వాన్ని అందించి, పార్టీని మరింత ప్రజాదరణ పొందేలా చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.



కలెక్టర్ సంతోష్ కు వినతిపత్రం అందజేస్తున్న దళిత నాయకులు

## 2024 జనాభా ప్రాతిపదికన ఎస్సీలకురిజర్వేషన్లు అమలు చేయాలి: దళిత ససంఘాలు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24 (నమస్తే ఉదయం)2019లో ఎస్సీ సర్పంచులు 59 స్థానాలలో ఉండగా,ఇప్పుడు 51 స్థానాలలో రిజర్వేషన్లు తగ్గించారు, ఎలా తగ్గుదల జరిగింది.? 2019 నుండి 2024 వరకు జనాభా పెరుగుతుంది, కానీ 8 స్థానాలు ఎలా తగ్గాయి.? అని దళిత సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.మొన్న గద్వాల జిల్లా కార్యాలయంలోని ఆర్డిఓ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ , ఆర్డీవో ఆధ్వర్యంలో రిజర్వేషన్ ప్రక్రియను తీయడం జరిగిందన్నారు.అయితే గద్వాల నియోజకవర్గంలో ఐదు మండలాలలో 2011 నుండి 2024 లెక్కల ప్రకారం ఎక్కడ కూడా దళితుల ఓటర్లు పెరగలేదా? లేక దళితులే లేరా ? ఈఐదు మండలాల్లో ఏ ఒక్క గ్రామంలో గానీ,మండలంలో గాని దళిత ఓటర్లు జనాభా పెరుగలేదా? లేక లేరా ?దళితుల పట్ల వివక్ష చూపిస్తుంది.గద్వాల నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ఏ ఒక్క మండలంలో కూడా దళితుల జనాభా స్థానాలలో దళితులకు ఎందుకు ఖరారు చేయలేదు. దళితుల పట్ల ప్రభుత్వం రాజకీయ వివక్షకు దిగడం సిగ్గుచేటన్నారు.దళితుల పట్ల రాజకీయ కక్ష పూరితమైన కుట్రలో భాగంగానే గద్వాల జిల్లాలో,మండలాల్లో 2024 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించలేదంటే దళితుల పట్ల ఉన్న వివక్ష ఏంటో ఇట్టే తెలిసిపోతుంది.సమాజానికి రాజ్యాంగం అందించేరాజకీయ సమాన హక్కులు,గౌరవాన్ని,దళితులు పొందకుండా నిర్వీర్యం చేసే కుట్రకు దాగుంది అని తెలియజేశారు.తక్షణమే రిజర్వేషన్ ప్రక్రియను నిలుపుదల చేసి మరల ఈ రిజర్వేషన్ సవరణ చేసి దళిత సామాజిక వర్గానికి 2024 జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేషిన వారిలో.కాశపోగు రాజు,గంజిపేట రాజు,మ్యాని మౌర్య,సంపంగి, రాకేష్, వెంకటేష్, పరుశరముడు తదితరులు ఉన్నారు.



## భవన నిర్మాణ కార్మికులు బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 24(నమస్తే ఉదయం)తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి లో అర్హులైన కార్మికులందరూ తమ పేర్లను నమోదు చేసుకుని, బీమా సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.సంక్షేమ మండలి బీమా పెంపు అవగాహన సదస్సు కార్యక్రమం కు సంబంధించిన కరపత్రాలు, గోడపత్రికలను సోమవారం కలెక్టర్ చాంబర్లో సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో సహజ మరణం పొందిన కార్మికులకు రూ. లక్ష బీమా అందుతుండగా, ప్రస్తుతం రూ.2 లక్షల బీమా డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రమాదవశాత్తు మరణించే వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.6 లక్షల నుంచి రూ.10 లక్షలకు బీమా పెంచడం జరిగిందన్నారు. సహజ మరణానికి సంబంధించి లేబర్ గుర్తింపు కార్డు, ఆధార్ ఒరిజినల్ కార్డు, మరణ ధ్రువీకరణ పత్రం, నామిని ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం కాపీ, ప్రమాద మరణానికి సంబంధించి అదనంగా ఎఫ్ఐఆర్ కాపీ, పోస్టుమార్టం రిపోర్టును మీ%-%సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని, లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారి వేణుగోపాల్, అబ్రహం పాల్గొన్నారు.

# తరిగొప్పుల మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

### పలు తనిఖీ లు, పరిశీలన లు చేసిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్..

### ప్రతి మహిళ కి...సారి(రే )

### కొనుగోళ్లులో వేగం పెరగాలి .. పక్కాగా రికార్డులు

### నాణ్యమైనవే ఉపయోగించాలి

### మెనూ ప్రకారం భోజనం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



వడ్ల మ్యాచర్ ను చూస్తున్న కలెక్టర్

జనగామ జిల్లా ప్రతినిధి (నమస్తే ఉదయం): జిల్లా లోని తరిగొప్పుల మండలం లో సోమవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పలు తనిఖీ లను నిర్వహించి ఇందిరమ్మ చీరల పంపిణి కార్యక్రమం లో పాల్గొన్నారు.

ముందుగా నర్సాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న చీరల పంపిణి కార్యక్రమాన్ని పరిశీలించి ప్రతీ మహిళ కి చీర అందాలని పంచాయతీ సెక్రటరి కి కలెక్టర్ పలు సూచనలు చేసారు.

అనంతరం అబ్దుల్ నాగారం లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించి, పలు రిజిస్టర్ లను పరిశీలించారు.

ఏ రోజుకి ఆ రోజు వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలని ఎక్కువ రోజులు కేంద్రాలలో పెట్టుకొని రైతులకు ఇబ్బంది కలగజస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

కొనుగోలు కేంద్రాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ స్వయంగా రైతులను అడిగి తెలుసుకున్నారు.

ఆతరువాత అదే గ్రామ పంచాయతీ లో జరుగుతున్న చీరల పంపిణి కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు గౌరవంతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.మహిళల ఆదాయ వనరులను పెంపొందించేందుకు వడ్డీ లేని రుణాలు,యజమానులను చేసేందుకు ఆర్టీసీ బస్సులు, సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ పంపుల ఏర్పాటు చేస్తున్నామనిచెప్పారు. దీనితో వారి కుటుంబ ఆర్థిక స్థిరత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల ప్రయోజనాలను సద్వినియోగం చేసుకుని పొదుపు సంస్కృతిని, వ్యాపార లక్షనాలని పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు.

చివరగా కేజీవీబీ ని సందర్శించి, మధ్యాహ్న భోజనం కి ఉపయోగించే ప్రతీ వస్తువు ని కలెక్టర్ పరిశీలించి సరుకులను ఎప్పటికప్పుడు తాజా గా తెప్పించుకోవాలని మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. దిక్సూచి కార్యక్రమంలో భాగంగా, నిర్వహించిన హెల్త్ క్యాంప్ లో అందరికి హెల్త్ కార్డు లు వచ్చాయా, లేదా అని, అలాగే అందులో పొందుపరిచిన టెస్ట్ లను చేసారా లేదా అని కలెక్టర్ విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీవో, తదితరులు పాల్గొన్నారు.

# వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం సమృద్ధి





## మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి,నవంబర్24(నమస్తే ఉదయం) : మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ ద్వారా ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక,ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.సోమవారం రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి,పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్,ప్రణాళిక శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,గ్రామీణ అభివృద్ధిఅధికారులు,గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు చేపడుతుందని,ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.చీరల నాణ్యత బాగుందని ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని తెలిపారు.మహిళల అభివృద్ధికి మరో అడుగు ముందుకు వేస్తూ వడ్డీ లేని రుణాలు మహిళలకు పెద్ద ఎత్తున అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ నెల 25 వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మరొక విడత పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని,ప్రతి శాసనసభ నియోజక వర్గంలో మహిళా సమాఖ్యలను భాగస్వామ్యంచేస్తూ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించాలని తెలిపారు.అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ..చీరల పంపిణీ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుందని,వడ్డీలేని రుణాలు ప్రభుత్వ హయాంలో పునః ప్రారంభించడం జరిగిందని తెలిపారు.మహిళా సమాఖ్య సభ్యులు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేసే దిశగా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.వడ్డీలేని రుణ పథకంలో భాగంగా రూ.304 కోట్లు విడుదల చేయడం జరిగిందని,మండల,గ్రామ సమాఖ్య సభ్యులతో నియోజకవర్గ ప్రత్యేక అధికారులు,ప్రజాప్రతినిధుల సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని,ప్రతి సభ్యురాలికి నగదు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు.ప్రతి శాసనసభ నియోజకవర్గంలో నిర్వహించే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంపై ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.రెండు పడక గదల ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించాలని,ఇల్లు లేని అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీలత,పిడి హౌసింగ్ చంప్లా నాయక్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరిస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

## ప్రజల వినతులను సత్వరమే పరిష్కరిస్తాం: కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 24(నమస్తే ఉదయం) ప్రజల నుండి స్వీకరించిన వినతి పత్రాలను క్షేత్రస్థాయిలో ఆయా విభాగాల అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించినప్రజావాణి కార్యక్రమానికి (40) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్సి,నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసంనిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధితశాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలనుపెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూపరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ శాఖ%-% 08, ఇతర శాఖలు - 32, మొత్తం 40 దరఖాస్తులు అందాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, జిల్లా రెవెన్యూఅధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండలతహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ ఓటు

### ఓట్ చోరీని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతాం..

### ఓటు చోరీ అయ్యే విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు:టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

కూకట్ పల్లి, నవంబర్ 24 (నమస్తే ఉదయం)ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ అయిన ఓట్ చోరీని ఎట్టి పరిస్థితుల్లో అడ్డుకొని తీరుతామని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఓటు చోరీ అయ్యే విధానాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిపిసిసి ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్ లో ఇన్చార్జి రమేష్ అధ్యక్షతన బ్లాక్, డివిజన్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఓట్ చోరీని అడ్డుకునేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, నాయకుడు గట్టిగా పోరాడాలని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని రేపటి నుండే మొదలుపెట్టనున్నట్టు రమేష్ తెలిపారు.



వందే మాతరం గీతాన్ని ఆలపిస్తున్న విద్యార్థులు, నాయకులు

## సందీప్ ముదిరాజ్ ఆద్వర్యంలో వందేమాతర గీతం

బుద్వేల్, నవంబరు 24(నమస్తే ఉదయం): వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ ఆద్వర్యంలో సోమవారం వందేమాతరం గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు, నాయకులు సమూహంగా ఆలపించే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు . శివరాంపల్లిలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఈ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీరంగారెడ్డిజిల్లాప్రధానకార్యదర్శివై.శ్రీధర్, కోరాని సదానంద్, బొక్క బాల్ రెడ్డి ,ఎస్ వాసు,హరి కిషన్ జి,బాబూరావు,బాలకృష్ణ బండారి, రాజశేఖర్ రెడ్డి, ఉ.పవన్ ,మల్లేష్ చారి,సురేందర్,శ్రీనివాస్ రెడ్డి,రవికాంత్,తిరుమలేష్, పద్మావతి, ఇంద్ర రెడ్డి,శివ కుమార్,గణేష్,మరియు నాయకులు పాల్గొన్నారు




క్యాన్సర్ స్క్రీనింగ్ పైక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

## పీజేటీయేఏయూలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్



బుద్వేల్, నవంబరు 24(నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, (పీజేటీయేఏయూ) రాజేంద్రనగర్ లోని ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఉదయం 10.00 గంటలకు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. గోవర్ధన్ ప్రారంభించారు. రోటరీ క్లబ్ ఆఫ్ కృషి, ఎంజేఎన్‌జే హాస్పిటల్ వైద్య బృందం, ఆరోగ్య కేంద్ర ఇన్‌చార్జ్ డాక్టర్ వి. హేమలత, విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ బి. చందనా మరియు డాక్టర్ ఇంద్రసేన్ రెడ్డి సమక్షంలో ఈ వైద్య శిబిరం ప్రారంభమైంది. విద్యార్థులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం ఈ వైద్య శిబిరం యొక్క ప్రధాన లక్ష్యం. ప్రారంభ దశలోనే క్యాన్సర్‌ను గుర్తించడం, ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించడం మరియు సమయానుకూల జోక్యంతో క్యాన్సర్ సంబంధిత ప్రమాదాలను తగ్గించడం మరో ప్రధాన లక్ష్యం.

**ఈ శిబిరంలో అందించిన సేవలు...**

స్తన క్యాన్సర్ గుర్తింపుకోసం మమ్మోగ్రఫీ
గర్భాశయ గర్భద్వార క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం పాప్ స్మియర్ పరీక్ష
నోటి క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం ఓరల్ పరీక్ష

ఈ వైద్య శిబిరం కోసం ఆధునిక మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్‌ని ఏర్పాటు చేసి, క్యాంపస్‌లోనే ఉన్నత ప్రమాణాల పరీక్షలను అందుబాటులోకి తీసుకువచ్చారు. సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఎంజేఎన్‌జే క్యాన్సర్ హాస్పిటల్‌కు చెందిన ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎం. సాహితి క్లినికల్ కన్సల్టేషన్లు అందించి, నిపుణుల సూచనలు, ప్రమాద మూల్యాంకనం చేసి కౌన్సెలింగ్ ఇచ్చారు.

ఈ కార్యక్రమాన్ని రోటరీ క్లబ్ కృషి అధ్యక్షుడు ఆర్. జగదీశ్వర్ మరియు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కె. శ్రీనివాస బాబు సహకారంతో నిర్వహించారు.



## జలమండలి పర్సనల్ డైరెక్టర్ మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్‌కి సన్మానం

ఖైరతాబాద్, నవంబర్ 24 (నమస్తే ఉదయం) జలమండలి పర్సనల్ డైరెక్టర్ గా.. ఇప్పటివరకు వివిధ హెూదాలో ఎస్సి ఉద్యోగుల కోసం అందించిన సేవలను గుర్తింపుగా మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్ ను సన్మానించారు. రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు చెన్నయ్య, తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంధం రాములు పర్సనల్ డైరెక్టర్ ఛాంబర్ లో ఆయను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ ఈ కార్యక్రమంలో టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎంబీ కృష్ణా యాదవ్ పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం తో డివిజన్ అభివృద్ధి చేస్తాం: కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( కాప్రా చర్లపల్లి ) నవంబర్ 24 ( నమస్తే ఉదయం): చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారం పూర్తిగా ఉంటుందని డివిజన్ అధ్యక్షులు నేమూరి మహేష్ గౌడ్ అన్నారు. సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు చర్లపల్లి డివిజన్ పరిధిలోని శ్రీ సాయి గణేష్ నగర్ లో 19 లక్ష రూపాయల నిధులతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు వేమూరి మహేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్ని విధాలా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు డప్పు గిరిబాబు, కనకరజ్ గౌడ్, నర్సింహ, అనందరజ్, రెడ్డి నాయక్, బాలరాజు, అనిల్, శ్రీశైలం, శ్రీనివాస్ నాయక్, సాగర్ గౌడ్, రాము, వెంకటేష్, సాయిబాబా,శేఖర్, రఘు, పాషా, రహీమ్ తదితరులు పాల్గొన్నారు.




## కార్మికుల పక్షాన నిలిచిన నాయకుడు కామ్రేడ్ కేఎల్ మహేంద్ర

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( కాప్రా మున్సిపల్ ) నవంబర్ 24 ( నమస్తే ఉదయం ): కార్మికుల అభ్యున్నతికి అవిరాల కృషిచేసిన గొప్ప నాయకుడు కామ్రేడ్ కె ఎల్. మహేంద్ర అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి ఎస్ బోస్ అన్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని కె ఎల్. మహేంద్ర సోషల్ స్టడీ సర్కిల్ హాల్ లో మహేంద్ర 103వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విఎస్. బోస్ మాట్లాడుతూ కార్మిక హక్కుల సాధనలో మహేంద్ర ఎనలేని కృషి చేశారని అన్నారు. ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య మాజీ అధ్యకులుగా, ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కామ్రేడ్ కె.ఎల్ మహేంద్ర సేవాలందించారన్నారని గుర్తు చేశారు. కామ్రేడ్ మహేంద్ర 1922 నవంబర్ 25 న హైదరాబాద్ లో జన్మించి ఉస్మానియా. విశ్వవిద్యాలయంలో విద్య అభ్యసించే సమయంలో నిజాం సర్కార్ వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అరెస్ట్ అయినారని చెప్పారు.1970 నుంచి 1982 వరకు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యులుగా కొనసాగారని అన్నారు.1996 నుంచి 2021 వరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షునిగా ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేసారన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, శంకర్ రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్, సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు నారా నర్సింహా, మిరియాల సాయిలు, నర్సింహా రావు, సుదర్శన్, విజయ్, అక్షర్ పాల్గొన్నారు.

## అల్వాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎక్సైజ్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



ఆల్వాల్‌లో ఆబ్కారీ శాఖ నూతన కార్యాలయనిర్వహిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) నవంబర్ 24 ( నమస్తే ఉదయం) మల్కాజ్‌గిరి ఆర్.కే.నగర్ లోని శ్రీ పంచమి హెూటల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్వాల్ ఆప్కారి శాఖ కార్యాలయాన్ని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాలుగోని కార్పొరేటర్లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ...ప్రజల భద్రత చట్టం న్యాయం పరిరక్షణలో ఆబ్కారి శాఖ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కొత్త స్టేషన్ ప్రారంభంతో అక్రమ మద్యం రవాణా, వినియోగంపై మరింత కట్టడి. సాధ్యమవుతుందని చెప్పారు. ప్రజలకు సేవ చేయడంలో అధికారులు సమర్థంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆప్కారి విభాగం అధికారులు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి, అల్వాల్%-%మల్కాజ్‌గిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, ఎస్.ఐ లు కుమార స్వామి, సంధ్య రాణి, ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో పాటు కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, సబితా అనిల్ కిషోర్ గౌడ్, మేకల సునీత, రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఆకుల నర్సింగ్ రావు, అలాగే జేఏసీ నాయకులు వెంకన్న, మేకల రాము యాదవ్, అనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, చిన్న యాదవ్, సురేష్, శరణ గిరి, హేమంత్ రెడ్డి, సాయి గౌడ్, సంపత్ యాదవ్, ఉపేందర్ , నర్సింగ్ రావు, శ్రీకాంత్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. “RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733